Roll No. | | | | | | | |

## Series RKM

**Code No. 11**

- Please check that this question paper contains 4 printed pages.
- Code number given on the right hand side of the question paper should be written on the title page of the answer-book by the candidate.
- Please check that this question paper contains 17 questions.
- Please write down the serial number of the question before attempting it.

# TELUGU

# తెలుగు

*Time allowed : 3 hours* *Maximum Marks : 100*

సమయము : 3 గంటలు మొత్తం మార్కులు : 100

### మొదటి భాగం

**1.** క్రింది వాటిలో ఒకదానిని సోదాహరణంగా వివరించండి : 4

(i) "కుఱు, చెఱు, కడు, నిడు" శబ్దంబుల "ఱ, డ" లకు అచ్చు పరంబగునడు ద్విరుక్తటకారంబగు.

(ii) క్రియా పదంబులందిత్తునకు సంధి వైకల్పికంబుగానగు.

**2.** క్రింది వాటిలో రెండింటిని విడదీసి ససూత్రంగా వివరించండి : 2×3=6

(i) ముద్దరాలు

(ii) ఇది పథ్యము

(iii) కఱకుటమ్ము

(iv) బారెడు

**3.** 'అహర్నిశలు' - ఏ సమాసమో తెలిపి, లక్షణసహితంగా అన్వయించండి. 4

**4.** క్రింది పద్యపాదానికి గణవిభజన చేసి, ఏ పద్యపాదమో తెలిపి, లక్షణసహితంగా అన్వయించండి : 4

"వీరును వారుఁబండితులు, విక్రమవంతులు బాహుగర్వదు."

**5.** "రాధికనాట్యం మయూరాభినయమువోలె చూపరుల నాకట్టుకుంటున్నది." — ఇందులోని అలంకారాన్ని గుర్తించి, లక్షణసహితంగా అన్వయించండి. 4

6. క్రింది జాతీయాలలో రెండింటికి అర్థాలు రాసి సొంత వాక్యాలలో ఉపయోగించండి : 2×2=4

(i) పానకంలో పుడక

(ii) నూరిపోయు

(iii) తేనె పూసిన కత్తి

(iv) వేలెత్తి చూపు

7. క్రింది సామెతలలో నాల్గింటికి అర్థాలు రాయండి : 4×1=4

(i) 'క్రొత్త ఒక వింత పాత ఒక రోత.'

(ii) 'తానొకటి తలచిన దైవమొకటి తలచు.'

(iii) 'నిండు కుండ తొణకదు అన్నట్లు.'

(iv) 'పెరుగుట విరుగుట కొరకే.'

(v) 'ఇంటి గుట్టు లంకకు చేటు.'

(vi) 'తామరాకుపై నీటి బొట్టు.'

(vii) పిచ్చుక మీద బ్రహ్మాస్త్రం.

(viii) 'మంత్రాలకు చింతకాయలు రాలుతాయా ?'

8. క్రింది వాటిలో ఏదేని ఒకదానిని గురించి సుమారు రెండు వందల పదాలలో వ్యాసం రాయండి : 10

(i) నేటి కాలంలో మహిళా ప్రగతి

(ii) హరిత విప్లవం

(iii) నీకు నచ్చిన కవి

(iv) పుస్తక పఠనం ఆవశ్యకత

9. క్రింద సూచించిన పేరు, చిరునామాలతో విషయాన్ని వివరిస్తూ లేఖ రాయండి : 8

విశాఖపట్టణంలోని డాబాగార్డెన్స్‌లో నివసిస్తున్న నవీన్, గుంటూరు అరండేల్ పేటలో ఉన్న తన మిత్రుడు శేఖర్‌కు, తమ విశాఖనగరంలో జరుగబోయే నావికా దినోత్సవాలు చూడటానికి రమ్మనమని ఆహ్వానిస్తూ రాసే లేఖ.

10. క్రింది గద్యాంశాన్ని చదివి, దాని క్రింద ఇచ్చిన ప్రశ్నలకు జవాబులివ్వండి : 6×2=12

భాష నేర్చుకోవడం రెండు రకాలు. భాష కోసం భాష, విషయం కోసం భాష. భాషా స్వరూపస్వభావాలను సమగ్రంగా అధ్యయనం చేయడం మొదటి రకం లోనిది. శాస్త్ర సాంకేతిక విషయాలను, సాహిత్య సాంస్కృతిక విషయాలవంటివాటిని అధ్యయనం చేయడం రెండో రకంలోనిది. అలాగే భాష కూడా రెండు రకాలుగా తయారయింది. ప్రాచీన కావ్య భాష, ఆధునిక భాష. సాహిత్యంలో తరతరాల వారసత్వాన్ని అవగాహన చేసుకొని ఆనందించటానికి ప్రాచీన భాష ఉపయోగపడుతుంది. కాని దాన్ని గురించి చెప్పటానికి, రాయడానికి ఆధునిక భాషే కావాలి. ఎందువల్లనంటే ఏ కాలంలో జీవించేవాడి ఆలోచనా, అలవాట్లూ ఆ కాలం నాటి భాషలోనే సాగుతుంటాయి. కనుక ప్రాచీన భాష ప్రయోజనం పరిమితం. ఆధునిక భాష ప్రయోజనం అపరిమితం. వివిధ శాస్త్ర విషయాలను వివరించడానికే కాదు, పూర్వ భాషా సాహిత్యాలను వివరించడానికి కూడా ఆధునిక భాషే కావాలి.

*ప్రశ్నలు :*

(i) భాష ఏయే రకాలుగా నేర్చుకుంటాం ?

(ii) భాష ఎన్ని రకాలుగా తయారయింది ?

(iii) ప్రాచీన భాష ఎందుకు ఉపయోగపడుతుంది ?

(iv) ఆధునిక భాష ఉపయోగం ఏమిటి ?

(v) ప్రాచీన, ఆధునిక భాషల ప్రయోజనాలు ఎటువంటివి ?

(vi) "సమగ్రంగా" — ఈ పదానికి అర్థం రాయండి.
"అధ్యయనం చేయు" — ఈ పదాన్ని సొంత వాక్యంలో ఉపయోగించండి.

## రెండవ భాగం

11. క్రింది వాటిలో రెండింటికి అర్థసందర్భాలను వివరించండి : 2×3=6

(i) ఆయన సంపాదనలో చాలా భాగం పుస్తకాలకే ఖర్చు అయేది.

(ii) కాని పాపం కవి అలా తేలికగా చెప్పలేదు.

(iii) జనమంతా పగలబడి నవ్వుతూ గోల చేస్తున్నారు.

(iv) ఆ కూతురు సెద్ద ఘటుకురాలు.

12. క్రింది వాటిలో ఒకదానికి క్లుప్తంగా సమాధానం రాయండి : 4

(i) తన తండ్రి చదువుకోని జ్ఞాని అని లక్ష్మీబాయికి ఎందుకు అనిపించింది ?

(ii) నెలజీతం అందుకున్న తాత సంతోషానికి కారణం ఏమిటి ?

13. క్రింది వాటిలో ఒకదానికి ఎనభై పదాలలో సమాధానం రాయండి : 2

(i) అంబేడ్కర్ ఆవేశపరత్వానికి, సంకల్పబలానికి కారణాలు ఏమిటి ?

(ii) స్థానం నరసింహారావుగారు మొదటిసారి రంగస్థలంపై ప్రవేశించినపుడు ఎటువంటి పరిస్థితి ఎదుర్కొన్నారు ?

14. క్రింది పద్యాలలో ఒక పద్యానికి అన్వయ క్రమములో ప్రతిపదార్థం రాయండి : 8

(i) ఎవరో మోక్షమునిచ్చు వారలని మీకెలా వృథా భ్రాంతి మీ
వ్యవసాయంబ గడించిపెట్టవలె మీవాల్లి భ్యమునే మీనమే
షవివాదంబుల కాలమేగె సమరోత్సాహమ్మునంచేర్చి మీ
భవమునేధన్యముఁ జేసికొండుమి మునొంపనే పుట్టిలేడెవ్వడున్.

(ii) పలువుఱు సజ్జనుండు ప్రియభాషలె పల్కు; కఠోరవాక్యములే
పలుకడొకానొకప్పుడవి పల్కిన కీడునుకాదు; నిక్కమె
చలువకు వచ్చి మేఘుడొక జాడను తావడగండ్ల రాల్చిననే
శిలలగు నోటు వేగిరమె శీతలనీరముగాక ? భాస్కరా !

15. క్రింది వాటిలో రెండింటికి అర్థసందర్భాలను వివరించండి : 2×3=6

(i) ఈ జ్వలన శిఖల గ్రాగిపుణ్యలోకంబుల, గాంతుమేము.

(ii) వెడిలు తెరు వెయ్యది యో ?

(iii) నవపర్వము లేర్పడు జాతికత్తఱినే.

(iv) విక్రమము వెడలినట్లు రూపెత్తి.

16. క్రింది వాటిలో ఒకదానికి ఎనభై పదాలలో సమాధానం రాయండి : 4

(i) రుద్రమదేవి కదనరంగంలో శత్రువులను ఎట్లా ఎదిరించినది ?

(ii) జీవితంలో "స్ట్రీట్ చిల్డ్రన్" పడుతున్న సంఘర్షణను వివరించండి.

17. క్రింది వాటిలో ఒకదానికి సుమారు నూట ఇరవై పదాలలో సమాధానం రాయండి : 10

(i) పార్వతీశం ఇంగ్లాండులో ఎలాంటి పరిస్థితులు ఎదురవుతాయని భావించాడు ?

(ii) భారతీయ సంస్కృతికి, పాశ్చాత్య సంస్కృతికి గల సామ్య భేదాలు ఏవి ?

(iii) పార్వతీశం మన దేశ పరిస్థితులను ఏ విధంగా బాగు పరచాలని ఆలోచించాడు ?